



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 7 జులై 2025 పేజీలు 10

## పోలీసు బందోబస్తు మధ్య
# మొహర్రం పండుగ





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: పాతబస్తీతోపాటు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో నగరవాసులు ఆదివారం మొహర్రం పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుని,మతసామరస్యాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా పాతబస్తీలోని బీబీకా ఆలం అంబారి ఊరేగింపు ప్రశాంతంగా ముగిసింది. మొహర్రం పండుగ సంతాప దినాల్లో భాగంగా 10వ రోజును పురస్కరించుకుని బీబీ కా ఆలం ఊరేగింపు ప్రశాంతంగా ముగిసిందని నగ ర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా పాతబస్తీలో దగ్గర ఉండి శాంతిభద్రతలను స్వయంగా పర్యవేక్షించి,ఊరేగింపు ప్రశాంతంగా జరిగేలా కిందిస్థాయి అధికారులందరికి ఏప్పటికప్పుడు తగిన సూచనలు అందించారు. గత 10 రోజులనుంచి మొహర్రం సంతాప దినాలకు సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నిర్వహణ చేపట్టారు. ఈ భారీ ఊరేగింపు డబీర్‌పురాలోని అషూర్‌ఖానానులచంఇ ప్రారంభం అయి,ఈ సందర్భంగా కర్ణాటకనుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన లక్ష్మి ఏనుగుపై "బీబీ కా ఆలం"ను ఉంచి,ఊరేగింపు యాత్ర ప్రారంభం అయింది. అనంతరం ఈ ఊరేగింపు మూసినది ఒడ్డున ఉన్న మసీద్-ఏ-ఇలాహి చాదర్‌ఘాట్‌వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నగర పోలీసుల తరపున చార్మినార్‌వద్ద ప్రత్యేకంగా ఆలంకు పూలమాలు,దట్టీలు సమర్పించారు. ఈ బీబీ కా ఆలం ఊరేగింపుకు సుమారు 3వేల మందికిపైగా పోలీసు సిబ్బందితో భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు.మొహర్రం సంతాప దినం ఊరేగింపు వేడుకలు ప్రశాంతంగా ముగిసినందుకు ప్రత్యేకంగా నగరవాసులందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్,నగర ట్రాఫిక జాయింట్ కమీషనర్ డి.జోయల్ డేవిస్, కార్ హెడ్‌క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రాతోపాటు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం
### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధు డిగా, ఉపప్రధానిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివా రం బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సంద ర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే, పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ..దేశ సామాజిక న్యాయం సాధనకు కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అంకి తం కావాలని సూచించారు. అట్టడుగు వర్గాల అభ్యు న్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరా టం, ఆయన జీవితం స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్, జంపాల్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను
# పరిరక్షించుకోవాలి
### రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : తెలుగు సాంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. నృత్యమాల నాట్యకళా వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్ అకాడమీసంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల సంబరాలు 2025 రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నృత్యమాల నాట్యకళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం నాట్య గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జల్ పల్లి అంజయ్య, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, సంస్థ ఆర్గనైజర్, సంస్థ డైరెక్టర్ ఎం. వీరేష్ యాదవ్, ఏకవీర తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా అంబీర్ చెరువు
### చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన పెన్షన్ ఎత్తుకెళ్లిన దొంగలు!

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అసాంఘిక కార్యకలాపాలకు అంబీర్ చెరువు అడ్డాగా మారుతోంది. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ ప్రాంతంలో సాయంత్రం 6 దాటితే చాలు అక్కడ మందు బాబులు ప్రత్యక్షమై మద్యం మత్తులో చిందులు వేయడం నిత్య కృత్యంగా మారింది. చీకటిపడితే చాలు మందుబాబులు ఇక్కడ తిష్ట వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సెక్యూరిటీ లేకపోవడతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసగా మారి యువత చెడు మార్గంలో చెడిపోతున్న తరుణంలో అంబీర్ చెరువు చుట్టూ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. చెరువుగట్టు పై ప్రతిరోజు యువకులు బర్త్ డే పార్టీలు, ఇతరత్రా కార్యకలాపాలతో హంగామా జరుగుతూ ఉంటుంది. ప్రతిరోజు రాత్రి మందు బాబులు చిందులేస్తుంటారు. చెరువు పరిసర ప్రాంతాలలో



నిత్యం అక్కడ దర్శనమిచ్చే మందు బాటిళ్లు, బీరు సీసాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మద్యం సేవించడంతో పాటు బీరు బాటిళ్లను, మద్యం బాటిళ్లను మద్యం మత్తులో మందు బాబులు పగలగొడుతున్నారు. అంతేకాకుండా మరికొందరు యువతీ, యువకులు జంటలుగా వచ్చి విచ్చల విడిగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ప్రతిరోజు మందు బాబులు చిందులు, అసభ్యకర ప్రవర్తనలో అధికా రులు అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను రాత్రికి రాత్రే దొంగలు ఎత్తుకెళ్తున్నారు. ఇలాగా వదిలేస్తే అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను మొత్తం దొంగల పాలు అవుతుందని కొందరు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

# మెట్టుకానిగూడ కృష్ణ మహాలక్ష్మి నగర్‌లో నీటి సమస్య పరిష్కరించండి

## -బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు కాలనీవాసుల వినతిపత్రం



కొంపల్లి, మేజర్ న్యూస్ః 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్టుకానిగూడ, కృష్ణ మహాలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో పదిరోజులకు ఒకసారి త్రాగునీటి సరఫరా జరుగుతుందని, దీంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకు సమస్య వివరించారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు ఒక వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఫోన్ లో అధికారులతో మాట్లాడి కాలనీలో నీటి ఎద్దడి సమస్య లేకుండా త్రాగునీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కాలనీ అభివృద్ధిలో యువతరం భాగస్వామ్యంతో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు - ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. అదేవిధంగా గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగేసే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ, సంయుక్త కార్యదర్శి వి.రమేష్, కోశాధికారి జి. నందీష్ కుమార్, ముఖ్య సలహాదారులు నాగరాజు, అనిల్, వంశీ, చంద్రపాల్, రాహుల్ రెడ్డి, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతి నేతల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం
- బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అర విందర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆదివారం సాహెబ్‌నగర్ చౌరస్తాలోని బి.జె.ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన జాతి నేతల స్ఫూర్తితో మంచి సమాజ నిర్మాణం కోసం నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అరవింద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని సుమన్‌గౌడ్, ముద్దగౌని సతీష్‌గౌడ్, యాది ముదిరాజ్, సాహెబ్‌నగర్ గ్రామ ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారంద జగ్‌మోహన్, ఉపాధ్యక్షులు బిక్షపతి, బోడ శేఖర్, జనరల్ సెక్రటరీ గంగం రాజు, కోశాధికారి



కొంగరి మహేష్, పారంద నర్సింహ్మా, పారంద లక్ష్మయ్య, కొంగరి రమేష్, సిహెచ్. మధు, కొంగరి నరేష్, కొంగరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలో శ్రీజగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారికి నాలుగో బోనంను సమర్పించిన భక్తులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోగల చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు నాలుగో బోనంను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా అమ్మవారికి బోనాలు సమర్పించి,తమ మొక్కుబడులను సమర్పించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు,డప్పు వాయిద్యాలు,శివసత్తుల శిగాలు, యువకుల, చిన్నారుల కేరింతలతో గోల్కొండ కోటలోని అమ్మవారి దేవాలయ ప్రాంగణం అంతా బోనాల సంబరాలతో మోరుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు,సభ్యులు,ఆలయ ట్రస్ట్ బోర్డు ఈ.వో. సి. వసంతల ఆధ్వర్యంలో



ఆలయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. తోపాటు విద్యుత్,బల్దియా, రెవెన్యూ,పోలీస్ శాఖ,ఆర్.అండ్ బి.,అగ్నిమాపక శాఖ, జలమండలి,సాంస్కృతిక శాఖ,దేవాదాయ శాఖ తదితర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ అధికారం కోసం కష్టపడిన కాంగ్రెస్ వాదులను గుర్తించాలి

### పార్టీయే ప్రాణంగా పనిచేసిన బ్రాహ్మణ నాయకులకు పదవులను అందించి గౌరవించాలి

### రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీలో కరుడు గట్టిన కార్యకర్తలుగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులకు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి, వక్కలంక శ్రీనివాసరావు కోరారు. ఆదివారం నాడు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి మహేశ్వరం, ఎల్బీనగర్ నియోజకవర్గాల అబ్జర్వర్ ను వక్కలంక శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ మారకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉండి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజాక్షేత్రంలో పనిచేసిన కార్యకర్తకు న్యాయం చేయాలని ముఖ్యంగా అతి తక్కువ సంఖ్యలో ఉన్న బ్రాహ్మణ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఇందుకు శివసేనారెడ్డి సానుకూలంగా స్పందించి ఇట్టి విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీలో నిరంతరాయంగా పనిచేస్తున్న కార్యకర్తలకు, నాయకులకు పదవులు వచ్చే విధంగా వారిని తృప్తిపరిచే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు స్వరూప్ రాజు పాల్గొన్నారు.

# డా. బి.జె.ఆర్‌కు లక్ష్మీప్రసన్న నివాళ్లు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత స్వాతంత్ర్య సమర యోధులు డా. బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని సాహెబ్‌నగర్ చౌరస్తాలో ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న పాల్గొని డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## ఈస్ట్ మారుతీ నగర్‌లో బీఆర్ఎస్ నాయకుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఈస్ట్ మారుతి నగర్ లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు వంశీ ముదిరాజ్, మహ్మద్ ఉస్మాన్ లు పర్యటించా రు. ఈ సందర్భంగా కాలనీ వాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రోడ్లు గుంతలు పడి అధ్వాన్నంగా మారాయని మరమ్మత్తు చేయించాలని ఆ కాలనీ అధ్యక్షుడు కుమార్ కోరారు. వర్షా కాలంలో ఈ రోడ్లపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన వాపోయారు. దీనికి స్పందించిన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...కాలనీలో రోడ్ల సమస్యను తాము మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖ ర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, త్వరలో పరిష్కరి స్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలస్వామి, జియా, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు

# డా. బి.జె.ఆర్‌కు కౌలె జగన్నాథం నివాళ్లు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత స్వాతంత్ర్య సమర యోధులు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాధం మహాసభ నాయకులతో కలిసి ఎల్బీనగర్ లోని బి.జె.ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది జాతి నేతలు తమ ప్రాణాలను ఫణంగా పెట్టడంతో పాటు దేశ అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారన్నారు. జాతి నేతల స్ఫూర్తితో నేటి యువత శాంతి సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలని ఆకాక్షించారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర సలహాదారులు అద్దంకి కృష్టమాచారి, సలహాదారలు లక్ష్మణాచారి, మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ...స్వాతంత్ర సమర యోధులు, సంఘ సంస్కర్త డా.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు సంజీవ ఆద్వర్యంలో ప్రేమ్‌నగర్ కూడలిలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పుష్పాలతో నివాళులు అర్పించి జగ్జీవన్ రామ్ అమర్‌రహే అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పని ప్రదేశంలో లైంగిక వేధింపులను మహిళలు తిప్పికొట్టాలి సదస్సులో పలువురు వక్తలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళా ఉద్యోగులు మహిళల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహనను పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో, పనిప్రదేశాలలో వారిపై జరుగుతున్న లైంగిక వేధింపులను తిప్పి కొట్టేందుకు అవకాశం ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. పని ప్రదేశాలలో మహిళా ఉద్యోగులు ధైర్యంగా పనిచేసే పరిస్థితులను, వాతావరణాన్ని కల్పించే బాధ్యత సంబంధిత యాజమాన్యాలపై ఉందన్నారు. రాజ్యాంగం, చట్టాల ప్రకారం ప్రజలందరికీ సమాన హక్కులు ఉన్నాయని, ఎవరి పరిమితుల్లో వారు ఉండాలని, సమాజంలో ఎవరిని అవమానించే హక్కు ఎవరికీ లేదని వక్తలు స్పష్టం చేశారు. 'పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ' అంశంపై సదస్సు ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐ.బి.ఇ.యు, ఎ పి %ః% టి ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్, నారాయణగూడ, తాజ్ మహల్ హొటల్ లో జరిగింది. ఈ సదస్సుకు ఐ.బి.ఇ.యు, ఎ పి %ః% టి ఎస్ చైర్మన్ కె.రాధాకృష్ణ అధ్యక్షత వహించగా, అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ (ఎఐబిఇఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు, ఇండియన్ బ్యాంక్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఫీల్ జనరల్ మేనేజర్ ప్రణీష్ కుమార్, ఎపిటిబిఇఎఫ్ అధ్యక్షులు టి.రవీంద్రనాథ్, ఐబిఇయు, ఎ పి %ః% టి ఎస్ ప్రధాన కార్యదర్శి పి.వి. కృష్ణ రావు, ఇండియన్ బ్యాంక్ మల్కాజ్ జోనల్ మేనేజర్ స్వర్ణ ప్రవ సుందరే, ఎపిటిబిఇఎఫ్ మహిళా విభాగం కన్వీనర్ కె.వి.స్వాతి, ఐబిఇయు, ఎ పి %ః% టి ఎస్ మహిళా కన్వీనర్ జి.పద్మ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళలపై లైంగిక వేధింపులు ఆపాలని అవగాహన గోడపత్రికను వారు ఆవిష్కరించారు. ఈ సదస్సు ను బి.ఎస్.రాంబాబు ప్రారంభించి, ప్రసంగిస్తూ.. బ్యాంకింగ్ రంగంలో లైంగిక వైధింపులు లేకుండా మహిళా ఉద్యోగులకు ఎఐబిఇఎ వెన్నుదన్నుగా నిలబడుతుందన్నారు. మహిళా ఉద్యోగుల హక్కులు, భద్రత అంశాలను ఎ ఐబిఇఎ బ్యాంకింగ్ యాజమాన్యాల వద్ద ప్రధాన అంశంగా చర్చించి వారికి అనేక రక్షణలను వేతన ఒప్పందాలలో పొందుపర్చినట్లు వివరించారు. బ్యాంకులలో మహిళా ఉద్యోగులకు గౌరవప్రదమైన పనివాతావరణాన్ని కల్పించేందుకు బ్యాంకుల యాజమాన్యాలతో పాటు ఎఐబిఇఎ కూడా కృషి చేస్తుందన్నారు. జాతీయ బ్యాంకులలో ఉన్న రూ.210 లక్షల కోట్ల సంపదపై ప్రైవేటు, కార్పోరేట్, పెట్టుబడిదారుల కన్ను పడిందన్నారు. ఈ నేపథ్యంలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న బ్యాంకుల జాతీయకరణను, బ్యాంకింగ్ వ్యవస్థను ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ప్రైవేటు రంగం చేతుల్లో పడితే దేశం, ప్రజలు, ఉద్యోగుల పరిస్థితి అధోగతి పాలవుతుందన్నారు. బ్యాంకులు ప్రభుత్వ రంగంలో ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని, అందుకు అనుగుణంగా బ్యాంకుల అధికారులు, ఉద్యోగుల యూనియన్ పనిచేస్తేనే ఉద్యోగులకు ప్రయోజనం జరుగుతుందన్నారు. వాస్తవానికి బ్యాంకుల డబ్బు సమాజంలోని అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం ఉపయోగపడాలన్నారు. ప్రణీష్ మాట్లాడుతూ.. ఇండియన్ బ్యాంకులో మంచి పని వాతావరణాన్ని కల్పించామని, మహిళా ఉద్యోగులపై వైధింపులు పూర్తిగా లేకుండా కృషి చేస్తామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎఫ్.జి.ఏం పరిధిలోని 490 ఇండియన్ బ్యాంకు శాఖలు, 8 జోనల్ కార్యాలయాల్లో ఎక్కడా మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు లేకుండా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.టి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ .. మహిళా ఉద్యోగులు సమస్యలపై చర్చించడం, ప్రతిఘటించడం ద్వారా పరిష్కరించుకోవాలని, ఇందు కోసం ఉద్యోగులు చేసే ఉద్యమాలకు ఎఐబిఇఎ మద్దతుగా ఉంటుందన్నారు. ఎఐబిఇఎ సభ్యులంతా బలవంతులన్నారు. స్వర్ణ ప్రవ సందరే మాట్లాడుతూ.. మహిళలు కేవలం సమస్యలు, లైంగిక వేధింపులకు గురైనప్పుడే కాకుండా అన్ని అంశాలలో మహిళలు ఐక్యంగా ఉండాలన్నారు. తొలుత సభకు ఐబిఇయుఎపి, టిఎస్ సంయుక్త కార్యదర్శి జి.నల్లపరెడ్డి స్వాగతం పలికారు. ఇలా ఉండగా 'మహిళా సాధికారత పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన' అంశంపై భూమిక సంపాదకురాలు కొండవీటి సత్యవతి, మహిళా చట్టాల అవగాహన అంశంపై ప్రముఖ న్యాయవాది నళిని గోటేటి ప్రసంగించారు.

## తెలంగాణ రాష్ట్ర వక్ బోర్డు సిఈఓ ఎండి అసదుల్లాకు శుభాకాంక్షలు తెలిపిన జి.స్వరూప్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వక్ బోర్డు సీఈఓ గా ఎండి అసదుల్లా నియమితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఎండి అసదుల్లాను వక్ బోర్డు సీఈఓ గా నియమించడంతో న్యాయవాది డాక్టర్ మిథున్ పాలందర్ థోర్, తెరాస నాయకుడు జి. స్వరూప్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ అసదుల్లా సేవలను గుర్తుంచి ఆయనకి పదవి అప్పజెప్పినందుకు ఆనందం వ్యక్తం చేశారు.సమాజ సంక్షేమం పట్ల అంకితభావంతో వ్యవహరించి అసదుల్లాకు ఈ పదవి దక్కడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.ఆయన పదవిని సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## సన్మానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సాహితీవేత్తలు బండి నారాయణ స్వామికి డా. రావూరి భరద్వాజ పురస్కారం(రూ.10 వేలు నగదు పురస్కారం) బీకన్నెగంటి అనసూయ కు రావూరి కాంతమ్మ సాహితీ పురస్కారం(రూ.5 వేలు నగదు పురస్కారం) త్యాగరాయ గానసభలో ప్రధానం చేశారు.జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఈ వేడుకను నిర్వహించింది.సంస్థ అధ్యక్షులు గుడిబండి వెంకట రెడ్డి వంశీరామరాజు డా. జే. చెన్నయ్య రావూరి వెంకట కోటేశ్వర్ రావు పెద్దూరి వెంకటదాసు వీవీ రాఘవరెడ్డిఅతిథులుగా హాజరయ్యారు.ఆరోహి శరణ్య కూసిపూడి నాట్యం అలారించింది.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## అశోక్ కుటుంబానికి 2009 SI బ్యాచ్ ఆదరణ రూ. 26 లక్షల ఆర్థిక సహాయం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని 2009 %SI% బ్యాచ్‌కు చెందిన సుమారు 1100 మంది పోలీస్ అధికారులు తమ సహచరుడు ఎం. అశోక్ ( ఆలమూరు, కోనసీమ జిల్లా) నివాసం నర్సాపురంలో ఆదివారం రోజు అందరూ సమావే శమయ్యారు. విధి నిర్వహణలో మరణించిన ఆయనకు గాఢ నివాళులు అర్పించారు. 2025 జూన్ 26వ తేదీ తెల్లవారుజామున కోడాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఎస్ .ఐ అశోక్ మరియు కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ లు ప్రాణాలు కోల్పోవడం అందరికీ విషాదాన్ని మిగిల్చింది.ఈ నేపథ్యంలో, 2009 బ్యాచ్‌కు చెందిన అధికారులు అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన భార్య మరియు ఇద్దరు కుమారులకు మానసిక మద్దతును అందించారు. వారి పెద్ద కుమారుడు బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు కాగా, చిన్నవాడు 9వ తరగతిలో విద్యనభ్యసిస్తున్నాడు. బాధిత కుటుంబానికి 2009 బ్యాచ్ ఎస్. ఐ రెండు తెలుగు రాష్ట్రాల్లో పని చేస్తున్న వేల్ఫేర్ సొసైటీ తరపున రూ. 26 లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కుగా అందించారు.తదుపరి, స్వగ్రామమైన ఆలమూరును సందర్శించిన బ్యాచ్ సభ్యులు మరణించిన కానిస్టేబుల్ శ్రీ బ్లెస్సన్ జీవన్ గారి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు.2009 బ్యాచ్ ఎస్ ఐ వెల్ఫేర్ సొసైటీ 2020లో ఏర్పాటై, ఇప్పటి వరకు వారి బ్యాచ్‌కు చెందిన అవసరంలో ఉన్న కుటుంబాలకు రూ. 2 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించినట్లు బ్యాచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సొసైటీ ఆధ్వర్యంలో తమ బ్యాచ్ సభ్యులలో సహచరత్వం, మానవీయత, మరియు సంఘటిత శక్తి నీ పెంపొందించేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఇప్పటికే ఈ సొసైటీ ఆదర్శంగా నిలిచిన నేపథ్యంలో, ఇతర %ూ×% బ్యాచ్లు కూడా ఇదే మాదిరిగా వెల్ఫేర్ సమితులను ఏర్పాటు చేసి, సహాయ సహకారాల ద్వారా పలు కుటుంబాలకు ఆదరణగా నిలుస్తున్నాయనీ ,"చిన్న చిన్న సహాయాలు కలిస్తే, ఒక కుటుంబ జీవితాన్ని మారుస్తాయి" అనే నమ్మకంతో ఈ సమితి తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందనీ సంఘం సభ్యుల తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన కార్పొరేటర్ సామల హేమ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా సీతాఫలమండి అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నాయకులతో కలిసి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబుజీ గా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం పోరాటంలోనూ ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలను గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, సీతారాం విద్యాసాగర్, రూపేష్, కృష్ణ, లలిత, శ్యామల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలు కుల మతాల అతీతంగా జరుపుకోవాలి : జిల్లా గణేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మొహారం సందర్భంగా పీర్లను సందర్శించిన సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత శేరిలింగంపల్లి నియోజకవర్గ దీనబందు కాలనీ లో ఎస్ కె లల్లన్, చాంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీర్ల ఉత్సవంలో పాల్గొన్న జిల్లా గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో హిందూ ముస్లింలు కలిసి పీర్ల పండుగను పెద్ద పండుగగా జరుపుకుంటారు అని అన్నారు. హిందూ మహమ్మదీయుల సామరస్యమే అన్నారు. పీర్ అంటే మహాత్ముడు, ధర్మ అని పిలవబడం జరుగుతుంది అని అన్నారు. తెలంగాణ ప్రాంతములో చాలచోట్ల పీర్ల ఉత్సవాలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా జరుపుతారని అన్నారు.
ఈ కార్యక్రమంలో పతెం మహేందర్, వెంకటకృష్ణ, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

# అమీర్‌పేట్ గ్రామంలో అంగరంగ వైభవంగా మొహర్రం పండుగ వేడుకలు

## మతసామరస్యాన్ని చాటిచెప్పిన అమీర్‌పేట్ మొహర్రం పండుగ మేళా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో ఆదివారం రాత్రి మొహర్రం పండుగను గ్రామస్థులు అంగరంగ వైభవంగా మొహర్రం పండుగ మేళా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ఆషూర్‌ఖానాలో ప్రతిష్టించిన హజ్రత్ అలీ బీ ఫాతిమా జాహెరా, ఇమామే హసన్,ఇమామే హుస్సేన్,ఇమామే ఖాసీం,హజ్రత్ అబ్బాస్,హవేలి ఆషూర్‌ఖానా గుమ్మటం పీర్లు బారా ఇమాం, బడే నాల్ సాబ్,ఛోటే నాల్ సాబ్ పీర్లను స్థానికులు దర్శించుకుని,దట్టీలు సమర్పించి తమ మొక్కుబడులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ముతావల్లీ మహ్మద్ అమీరుద్దీన్ మాట్లాడుతూ ఇక్కడి అషూర్‌ఖానాకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, మట్టి గోడలతో ఉన్న ఈ ఆషూర్‌ఖానా భారీగా వర్షం కురిస్తే గోడలు పడిపోయే ప్రమాదం ఉందని, ఆషూర్‌ఖానాకు తగిన మరమ్మతులకోసం తగిన నిధులు మంజూరు చేయాలని పలుమార్లు వక్ఫ్ బోర్డు అధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మజీద్‌వద్ద మహ్మద్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో



భక్తులకు షర్బత్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నేత మహ్మద్ సమీరుద్దీన్, సంఘ సేవకుడు షేక్ హాజీ, మహ్మద్ జలాలుద్దీన్,



మహ్మద్ సలాఉద్దీన్,మహ్మద్ హబీబుద్దీన్,మహ్మద్ నూరుద్దీన్,మహ్మద్ హఫీజుద్దీన్,మహ్మద్ వాజీద్, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ ఇస్మాయిల్,మహ్మద్ జమీల్,బడేనాల్ సాబ్ పీర్ల తరపున నరేందర్ సాగర్,ఖడ్కేకార్ విద్యానంద్, శ్యామ్‌లాల్,శ్రీను,బన్సీలాల్,కరణ్‌కోట్ యాదిలాల్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తును నిర్వహించారు.

# శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : మన సంస్కృతిని చాటి చెప్పే బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఆదివారం మోండా డివిజన్ ఆదయ్య నగర్ లోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజలలో పాల్గొన్నారు. పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు సంఘం శ్రీకాంత్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని ధర్మేందర్ యాదవ్, తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు, జయరాజ్, మహేందర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భవాని నగర్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటన

## మృత్యుంజయ హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్: ప్రజలు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మృత్యుంజయ హెూమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అదే విధంగా సీనియర్ సిటిజన్ ఆఫీస్ ను ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భవానీనగర్ లో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారా నికి తగిన చర్యలు తీసు కుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి రాములు, కాలనీ వాసులు నాయకులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన అవసరం

## ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం పై సమాచార హక్కు పరిరక్షణ సమితి నాయకులు, సభ్యులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ సూచించారు. హైదరాబాద్లో ఆయన మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం హయంలో ప్రజల కోసం తీసుకొచ్చిన మంచి చట్టం సమాచార హక్కు చట్టం. ఈ చట్టంపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పాలనలో జరుగుతున్న లోపాలను ఎత్తిచూపడానికి, మనకు ఎదురవుతున్న సమస్యలను సమాచార హక్కు చట్టం ద్వారా నిజమైన సమాచారం తెల్సుకుని ప్రశ్నించవచ్చన్నారు. సమాచార హక్కు చట్టం ను మంచి కోసం ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ ధనాన్ని కాపాడేలా, దుర్వినియోగం కాకుండా చూసేందుకు అవకాశం ఉంటుందన్నారు. చట్టంపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు, సభలు, సమావేశాలు నిర్వహి చాలని కమిటీ సభ్యులకు సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి బలోపేతం కోసం త్వరలో అన్ని స్థాయిల్లో కమిటీలు వేయనున్నట్లు చెప్పారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఎస్ అధికారి, సంస్థ సెక్రటరీ జనరల్ డా. పీ.ధర్మరాజు, మేఖల శ్రీహరి, తల్లా నిరంజన్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గౌలిగూడలోని శ్రీజంగిల్ విఠోబా దేవాలయంలో రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌చార్జ్,మేజర్‌న్యూస్ః గౌలిగూడలోని చారిత్రాత్మకమైన శ్రీ జంగిల్ విఠోబా -రుక్మిణిబాయి దేవాలయంలో తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని ఆదివారం రథోత్సవ వేడుకల్లో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ముఖ్య అతిథిగా విచ్చేసి,ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు వి. కిషన్ యాదవ్,బి.జె.పి. గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు వి. పాండు యాదవ్ తదితరులు ప్రత్యేకంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌ను ఘనంగా సత్కరించారు.

# దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడు

## -బిఆర్ఎస్ అమీర్ పేట అధ్యక్షుడు హనుమంత రావు



అమీర్ పేట,మేజర్ న్యూస్:దళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంత కృషి చేసి దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని అమీర్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.హనుమంత రావు అన్నారు.ఆదివారం జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా డివిజన్ లోని శ్రీ సోనాబాయి దేవాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్,జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో భారత ప్రజల స్వేచ్ఛ కోసం జగ్జీవన్ రామ్ పోరాడారు అన్నారు.అనంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు.ఆయన జీవితం ఆదర్శప్రాయం అని,జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.అశోక్ యాదవ్,దాడి ప్రవీణ్ రెడ్డి,వనం శ్రీనివాస్, పోతరాజు కుమార్,గౌలుసుల సత్యనారాయణ,నిరంజన్,పరమేశ్,రణధీర్ గౌడ్,రాహుల్, రవి గౌడ్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడప వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వరకు 450కి.మీ పాదయాత్ర!

## విశ్వబ్రాహ్మణుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి–విశ్వనాథుల పుష్పగిరి



ముషీరాబాద్,మేజర్ న్యూస్ ః విశ్వకర్మ నాలెడ్జ్‌సెంటర్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకలు విశ్వనాథుల పుష్పగిరి కడప వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వరకు 450కి.మీ పాదయాత్రను నగరం నుండి ప్రారంభించారు.20రోజుల పాటు ఈ యాత్ర వివిధ గ్రామాల మీదుగా సాగుతుంది.ప్రతిరోజూ 25కి.మీ పాదయాత్ర సాగుతుంది. 11డిమాండ్లనుపరిష్కరించాలని ఈ యాత్ర హక్కుల సాధనకు ,విశ్వబ్రాహ్మణ యువత రాజకీయాల్లో ప్రవేశించి రాజ్యాధికారాన్ని సాధించాలని పుష్పగిరి కోరుతున్నారు.విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని,కార్పొరేట్ జ్యువెలరీ కంపెనీల నుండి రాయల్టీ వసులు చేసి కార్పొరేషన్ నిధులకు మళ్ళించాలని కోరారు.ఇనుమ ఆధారిత ప్రైవేట్ కంపెనీల్లో కమ్మరం వృత్తిదారులకు 30శాతం రిజర్వేషన్ ఇచ్చి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు.విశ్వకర్మ జనాభా దామాషా ప్రకారం5శాతం సీట్లను స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్నిపార్టీలు కెటాయించాలని తెలిపారు.పాదయాత్ర సాగే మార్గంలో విశ్వబ్రాహ్మణ సమాజం ఈ పాదయాత్రకు స్వాగతం పలకాలని విశ్వనాథుల పుష్పగిరి కోరారు.

# ఎల్బీనగర్‌లో ప్రారంభమైన విశ్వకర్మల పాదయాత్ర

● జండా ఊపి ప్రారంభించిన చామకూర రాజు ● స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వకర్మలకు 400 సీట్లు ఇవ్వాలి :పుష్పగిరి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :విశ్వకర్మల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ 450 కిలోమీటర్ల పాదయాత్ర ఈరోజు ఆదివారం ఉదయం ఎల్బీనగర్లోని మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రొఫెసర్ జయశంకర్ శ్రీకాంత్ చారి విగ్రహాల వద్ద ప్రారంభమైంది .విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ అధినేత విశ్వనాధుల పుష్పగిరి ఆధ్వర్యంలో ప్రారంభమైన యాత్రను ప్రముఖ బీసీ ఉద్యమ నేత చామకూర రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చామకూర రాజు మాట్లాడుతూ విశ్వకర్మలు చేస్తున్న నేటి పాదయాత్ర కు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి తక్షణమే డిమాండ్లు పరిష్కరించాలని హెచ్చరించారు. విశ్వకర్మ కార్పొరేషన్ నిధులు కేటాయించాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పుష్పగిరి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర - 450 కిలోమీటర్ల పాటు పాదయాత్ర చేయరున్నట్లు తెలిపారు. ఆర్థికంగా దగాపడిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలు ఇప్పటికే సమస్త రంగాల్లో వెనకబడి దిక్కుతోచని స్థితిలో ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురవుతున్నారు. ఎద్దు కన్నా ముందే పని మొదలు పెట్టి అందరికన్నా చివరన కట్టడి తీసుకుంటూ ఈ వ్యవసాయానికి సాయంగా, రైతుకు వెన్నెముకగా నిలబడ్డ విశ్వకర్మలను ఈ ప్రభుత్వాలు గుర్తించడంలేదు. కేవలం జనాభా ఎక్కువ ఉన్న ఉన్న కులాలకే ప్రాధాన్యం ఇస్తూ, వారికి సంక్షేమ పథకాలతో వారికి చేయూతనందిస్తూ తమ రాజకీయ అవసరాల్ని తీర్చుకుంటున్న రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు సబ్బండ శ్రామిక కులాలకు పనిముట్లనందించే విశ్వకర్మలను విస్మరించడం బాధాకరమన్నారు.

## 'మొహరం' ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మొహరం పురస్కరించుకుని ఆదివారం మౌలాలిలో నిర్వహించిన ఊరేగింపులో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన పీర్లకు దట్టీలు కట్టి, ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...కర్బలా మైదా నంలో నీటి కోసం జరిగిన పవిత్ర యుద్ధంలో అనేక మంది ముస్లింలు పోరాడి, వీరమరణం చెందారని తెలిపారు. వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ జరుపుకునేదే మొహర్రం అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, షియా ముస్లింలు హమీద్, మజర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫారుక్, పిట్ల నాగ రాజు, షకీల్, వెంకటేష్, దశరథ్ రెడ్డి, శివాజీ, నర్సింగ్ రావు, అజయ్, పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు



## శ్రీ స్వామివారి అభిషేకానికి వెండి శంకు ధార చక్రధార పాత్రలు అందజేసిన భక్తుడు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో ప్రతిరోజు నిర్వహించే సింధూర అభిషేక సమయములో వాడుకకు గాను భక్తుడు శ్రీనివాస్ వెండి శంఖు ధార, చక్ర ధారా పాత్రలు విరాళముగా ఆదివారం అందజేశారు. కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య ఆదేశముల మేరకు ఆలయ అర్చకులు ఇట్టి విరాళమును స్వీకరించారు. కార్యాక్రమములో ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ, ధర్మకర్త ఎనుముల రవీందర్ రెడ్డి మరియు మాజీ ధర్మకర్తలు పాల్గొన్నారు. దాత శ్రీనివాస్, కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేష వస్త్రములు అందచేసి వేద ఆశీర్వచనమును అందచేసినారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి, నివాళులర్పించిన తెలుగు దేశం పార్టీ నాయకులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ రోజు స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సీతాఫలమండి కూడలి వద్దనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగే ప్రవీణ్, సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, వెంకటస్వామి, నాయుడు, చంద్రమోహన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## చింతల్‌కుంట అశోక యమహాలో ఎఫ్ జడ్ హైబ్రీడ్ బైక్ మైలేజ్ ఛాలెంజ్







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ చింతల్‌కుంటలోని అశోక యమహా ఆటోమేటివ్ షో రూమ్‌లో యమహా ఎఫ్ జడ్ హైబ్రీడ్ ద్విచక్ర వాహనం మైలేజ్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ సి.ఈ.ఓ రాజు హాజరై ర్యాలీని ప్రారంభించారు. చింతల్‌కుంటలోని అశోక యమహా షో రూమ్ నుండి ప్రారంభమైన హై బ్రీడ్ ఛాలెంజ్ ర్యాలీ హయత్‌నగర్, ఎల్బీనగర్ చౌరస్తా, ఉప్పల్ చౌరస్తా, కామినేని ఆసుపత్రి చౌరస్తాల మీదుగా షో రూమ్‌కు చేరుకుంది. మొత్తం 31 కిలో మీటర్ల ప్రయాణంలో మంచి మైలేజ్ తో డ్రైవ్ చేసిన మొదటి ముగ్గురికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సి.ఈ.ఓ రాజు మాట్లాడుతూ యమహా 70 సంవత్సరాల సెలబ్రేషన్స్ పురస్కరించుకొని బైక్ కొనుగోలు దారులకు పది వేల రూపాయల డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని యమహా ద్వి చక్ర వాహనాలకు 10 సంవత్సరాల వారంటీని అందిస్తున్నామని తెలియజేశారు. ఇండియాలో మొట్ట మొదట హై బ్రీడ్ మోటార్ సైకిల్ ను యమహా సంస్థ మార్కెట్లోకి తీసుకువచ్చిందన్నారు. అత్యాధునిక హై టెక్నాలజీతో రూపొందించిన ఎఫ్‌జడ్ హై బ్రీడ్ బైక్ యువతను అమితంగా ఆకర్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యమహా అశోక షో రూమ్ జి.ఎం ఆనంద్, జి.యం సునీల్, యమహా కంపెనీ ప్రతినిధులు గణేష్, మాకేష్, సత్యనారాయణ, మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన సినీగేయ రచయితల స్వర వైభవం




రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 6 : ఆణిముత్యాలాంటి ఆపాత మధుర గీతాలను గాయనీగాయకుల స్వర వైభవం పేరుతో ఆలపించి సంగీత ప్రియులను అలరించాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో కాకినాడ మ్యూజికల్ గ్రూప్ ఆధ్వర్యంలో సినీ గేయ రచయితల స్వర వైభవం శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయనీ గాయకులు జిఎస్ జె కుమార్, బి. వెంకన్న బాబు, ఎన్. ప్రభాకర్, రవికుమార్, శారద సాయి, రామలక్ష్మి తదితరులు ఆలపించిన సినీ గీతాలు సంగీత ప్రియులను విశేషంగా అలరించాయి. అనంతరం జరిగిన సభలో కళాపోష కులు డాక్టర్ వైవిఎన్ కృష్ణమూర్తి, చింతలపాటి సురేష్, డాక్టర్ జి. ఉమాదేవి, కెవి సూర్యప్రకాశ రావు, డాక్టర్ విఆర్ స్వామి, డాక్టర్ ఎం.వి. రవికుమార్, డాక్టర్ జి. విజయ శ్రీని వాస్, ఎం. సదాశివరావు, శ్రీపాద జిత్ మోహన్ మిత్ర, బి. కృష్ణ కుమార్ తదితరులు పాల్గొని గాయనీగాయకులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాకినాడ మ్యూజికల్ గ్రూప్ ఆధ్వర్యంలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. గాయని, గాయకులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు . కాకినాడ మ్యూజికల్ గ్రూప్ వ్యవస్థాపకులు జి.ఎస్.జె. కుమార్ ను సన్మానించారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి



కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఆదివారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు, అర్చకులు గంగాధర్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో ఆలయ కమిటీ సభ్యులతో పాటుగా బస్తీ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ఆలయ చైర్మన్ పేర్ని. ధర్మారావు, అధ్యక్షులు ఏ.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రాపోలు తిరుపతిరెడ్డి, కోశాధికారి పి శంకర్ రెడ్డి, మల్లికార్జు, వెంకటేశ్వర రెడ్డి, జె. వెంకట్ రెడ్డి, డి.తిరుపతిరెడ్డి , వనం ఆంజనేయులు , సురేందర్ రెడ్డి, కే.మహేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షునికి శుభాకాంఒలు తెలిపిన అంబాలా బీజేపీ నాయకుడు రాజేశ్వర్ రావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయజ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించనున్న ఎన్. రామ్ చందర్ రావుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన సీతాఫలమండి మాజీ డివిజన్ అధ్యక్షుడు అంబాలా రాజేశ్వర్ రావు.

# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉపప్రధానిగా భారత దేశంలో అంటరానితనం రూపుమా పేందుకు విశేషంగా కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అన్నా రు. ఆదివారం బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి కార్పొరేటర్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. దేశ ఉప ప్రధానిగా విశిష్ట సేవలందించిన మహానాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజ న్ అధ్యక్షులు నోరి సత్య మూర్తి, సీనియర్ నాయకులు బాబు, సత్య నారాయణ, సంప త్, బ్రహ్మయ్య, మోయిన్, ఉపేందర్, ఇబ్ర హీం, ఇస్మాయిల్, రమేష్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు

# పరిశ్రమ నాయకుడు మనోహర్ రావు వంగూరి పుస్తకం “హౌ ఐ బెల్ట్ ఇట్” ఆవిష్కరణ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇంజనీరింగ్, తయారీ రంగంలో అరవై ఏళ్ల సుదీర్ఘ అనుభవాన్ని కలిగిన పరిశ్రమ ప్రముఖుడు శ్రీ మనోహర్ రావు వంగూరి, తన 85వ పుట్టినరోజు సందర్భంగా తన జీవన ప్రయాణాన్ని వివరిస్తూ రాసిన జ్ఞాపకాల పుస్తకం “హౌ ఐ బెల్ట్ ఇట్ %–% సిక్స్ డికేడ్స్ ఆఫ్ మాన్యుఫాక్చరింగ్ విజ్డమ్ అండ్ ఇన్నోవేషన్స్” ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ పుస్తకం ఆయన బాల్య కాలం నుండి పరిశ్రమ స్థాపన వరకు, అలాగే జైసారా టూలింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దిన ప్రయాణాన్ని వివరించేది. హెచ్ఈసీ రాంచీ, హెచ్ఏఎల్ లో తొలి అనుభవాలు, ఒస్మానియా జనరల్ హాస్పిటల్ దగ్గర 16 ఏళ్ల సేవలు, నల్గొండ మెడికల్ కాలేజ్ లో 3.5 ఏళ్ల అధ్యాపక అనుభవం, తదనంతరం సంగారెడ్డి మెడికల్ కాలేజ్ లో ప్రొఫెసర్గా కొనసాగుతున్న అనుభవాలను పుస్తకంలో పంచుకున్నారు. పుస్తకాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు సియింట్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ బివిఆర్ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం జ్ఞాపకాల పుస్తకం కాదు. ఇది భారతదేశ తయారీ రంగ ప్రగతికి బ్లూప్రింట్ లాంటి ప్రాముఖ్యతను కలిగి ఉంది. వంగూరి గారి జీవితం కొత్త తరం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమానికి ఇలికో లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ రమేష్ దాట్ల, ఎంటీఏఆర్ టెక్నాలజీస్ సిఎఫ్ఓ గుణేశ్వర పుర్సర్ల, జీఎస్కే మాజీ చైర్మన్ ద్వారకానాథ్ పట్నం తదితర ప్రముఖులు హాజరయ్యారు. పుస్తకంలో వంగూరి పేర్కొన్నట్లు, ఈ పుస్తకం వ్యాపార విజయాల కంటే ఎక్కువ. ఇది నా జీవితం, ఆలోచనలు, విలువలు, దేశంపై నమ్మకం %–% ఇవన్నీ ప్రతిబింబించే ప్రతిఫలనం. హౌ ఐ బెల్ట్ ఇట్ పుస్తకం ప్రధాన బుక్స్టోర్స్, అమెజాన్ వంటి ఆన్లైన్ ప్లాట్ఫామ్ల్లో అందుబాటులో ఉంది. రచయిత గురించి: మనోహర్ రావు వంగూరి ఒక





అనుభవజ్ఞుడైన మెకానికల్ ఇంజనీర్. ఆయన స్థాపించిన జైసారా టోలింగ్ సిస్టమ్స్ ప్రవేట్%ల%లిమిటెడ్ .ఏరోస్పేస్ టూలింగ్ రంగంలో భారతదేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా చాటింది. తయారీ రంగంలోని ఆయన మార్గదర్శకత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశంగా నిలుస్తోంది.

# చెట్లు నరికితే కఠిన చర్యలు: రేణుక, మేడ్చల్ జిల్లా అటవీ అధికారి



కాప్రా, మేజర్ న్యూస్: వంద ఏళ్ళ నాటి పురాతనమైన మర్రి మహా వృక్షం చెట్టును నరికేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా అటవీ అధికారి రేణుక తెలిపారు. శనివారం ఆమె,కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివ సాయినగర్ లో దుండగులు నరికిన మర్రిచెట్టును జిల్లా అటవీ డిప్యూటీ రేంజర్ ఇంద్రసేనారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ..పురాతన కాలం నాటి ఈ మర్రి వృక్షాన్ని నరికి వేయడంతో పక్షులు చనిపోవ డాన్ని గుర్తించామన్నారు. ఈ సందర్భంగా స్థానికుల ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి, సంతకాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, శివసాయి నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కొండగళ్ల అశోక్, బింగి బిక్షపతి గౌడ్, కందుల సత్యనారాయణ, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సరి కొండ రమేష్, సత్యనారా యణ, గోపాలకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్నగర్లో ఈనెల 20, 21న బోనాల పండుగ



జవహర్ నగర్, మేజర్న్యూస్ః అషాడ మాసంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా వైభవంగా నిర్వహిస్తుంది. మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లో ఈనెల 20, 21వ తేదిలలో బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆలయ పౌండర్, గౌరవ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్గౌడ్, అధ్యక్షులు కారింగుల రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ ప్రాంగణంలో ముఖ్య నాయకులు, ఆలయ కమిటి సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. అందరి నిర్ణయం ప్రకారం ఈనెల 20, 21 తేదిలలో అమ్మవారికి బోనాలు సమర్పించుట, ఫలహర బండ్లు, తొట్టెల ఉరేగింపు, రంగం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలందరికి ఎలాంటి ఇబ్బందులుకలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కుటుంబసమోతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని ఆలయ క మిటి సభ్యులు కోరారు. ఈసమావేశంలో గొడుగు వేణుముదిరాజ్, కొయ్యడ వెంకటేష్, డాక్టర్ నర్సింహచారి, చిరంజి రవిగుప్తా,ఆశోక్గౌడ్, నర్సింగారావుముదిరాజ్, శ్రీకాంత్యాదవ్, కోటేష్గౌడ్, యాకస్వామి, ప్రసాద్గౌడ్, నందుగౌడ్, రమేష్గౌడ్, రాజశేఖర్చారి, దయాకర్చారి, రాజేశంగుప్త, రెణుకుంట బాలరాజ్, యాదగిరి, మల్లేశం, పాపాయ్యచారి, రామారావు, ఆరూరి నర్సింహ, రాజుయాదవ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు వజ్రాభరణాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలి




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బంగారంతో పాటు వజ్రాలు ఇతర ఆభరణాలను కొనుగోలు చేసే సమయంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలు, వీటిలో జరిగే మోసాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించేలా నగరానికి చెందిన యువ రచయిత దేవాంశ్ అలిజర్ రాసిన 'స్టాప్'%–% డోంట్ బై జువెలరీ అంటిల్ యూ రీడ్ దిస్ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం జూబ్లీహిల్స్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రచయిత దేవాంశ్ మాట్లాడుతూ.. పేదవాడినుంచి కోటీశ్వరుల దాకా జీవితంలో బంగారంతో పాటు ఇతర ఆభరణాలు కొనుగోలు చేస్తుంటారన్నారు. అయితే బంగారం ధరను నిర్ణయించే పద్ధతి, తరుగు, మేకింగ్ చార్జీలు, వజ్రాభరణాలలో క్యారెట్స్ లెక్కింపు,. తదితర అంశాలపై చాలా తక్కువ మందికి మాత్రమే అవగాహన ఉంటుందని, అలాంటివారు అనేక రకాలుగా మోసపోతుంటారన్నారు. ఇలాంటి మోసాలకు గురికాకుండా తీసువాల్సిన జాగ్రత్తలను గురించి వివరించడంతో పాటు ఆభరణాల కొనుగోలు అంశాల్లో తెలుసుకోవాల్సిన అంశాలపై సమగ్రమైన సమాచారాన్ని పుస్తకంలో పొందుపర్చామన్నారు. ధరలో పారదర్శకత, అపోహలు, కిటుకులను గురించి వివరించామన్నారు. తాను యూ ట్యూబ్, ఇన్స్టాగ్రామ్ ద్వారా వేలాదిమందిలో ఆభరణాల కొనుగోలు అంశంపై వీడియోల ద్వారా అవగాహన కల్పించానని తాజాగా రాసిన పుస్తకం ద్వారా అన్ని వర్గాలకు ఈ కీ సమాచారాన్ని అందించాలన్నదే లక్ష్యమన్నారు.

# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసిన చర్లపల్లి ఇండస్ట్రియల్, అసోసియేషన్ నూతన కార్యవర్గం



కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి ఇండస్ట్రియల్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన కె.గోవింద్ రెడ్డి, చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన డి. శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనిక్ పురిలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నూతన కార్యవర్గాన్ని అభినందించారు. నూతన కార్యవర్గం కు అన్ని రకాలుగా సహాయాన్ని అందిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. చర్లపల్లి ఇండస్ట్రియల్ రంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం రెడ్డి, హరీష్ రెడ్డ, రవి నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సినారె 'విశ్వంభర' జాతీయ పురస్కారానికి అస్సామీకవి ఎంపిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డి స్మృత్యర్థం శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ప్రదానం చేసే 'విశ్వంభర'జాతీయ సాహిత్య పురస్కారానికి ఈ సంవత్సరం ప్రముఖ అస్సామీ కవి నీలిమ్ కుమార్ ను ఎంపిక చేశారు. ఈనెల 29వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జయంత్యుత్సవంలో నీలిమ్ కుమార్ ను 5 లక్షల రూపాయల నగదు, జ్ఞాపిక,ప్రశంసాపత్రంతో సత్కరించనున్నట్టు ట్రస్టు అధ్యక్షులు సి.గంగ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 24 కవితా సంపుటాలు వెలువరించిన నీలి కుమార్ కుసుమాగ్రజ్ జాతీయ పురస్కారం ఉదయభారతి జాతీయ పురస్కారం వంటి అనేక గౌరవాలు అందుకున్నారు. ఆయన కవితలు ఆంగ్లం, స్పానిష్, జర్మన్, ఫ్రెంచ్,హిందీ, నేపాలి,మరాఠీ, పంజాబీ, బెంగాలీ వంటి అనేక భాషల్లోకి అనువాదమయ్యాయి. పలు విశ్వవిద్యాలయాల్లో ఆయన కవితలు పాఠ్యాంశాలుగా ఉన్నాయి. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

## సమసమాజ స్థాపనకు కృషి చేసిన బాబు జగ్జీవన్ రావ్ : కార్పొరేటర్ సునీత రాము యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి ఉపప్రధాని, సమసమాజ స్థాపనకు విశేషంగా కృషి చేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రావ్ అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాము యాదవ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధి లోని ఇందిరా నెహ్రూనగర్ లోని ఆయన విగ్రహానికి, కార్పొ రేటర్ పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆ మహనీ యుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, బైరు అనిల్, సిద్దిరాములు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్‌ని కలసిన కుషాయిగూడ పారిశ్రామిక వేత్తలు

కాప్రా, మేజర్ న్యూస్: టీడీపీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ను శుక్రవారం కుషాయిగూడ కు చెందిన పారిశ్రామిక వేత్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, మేడ్చల్ నియోజక వర్గం పరిశీలకుడు గడ్డమీది రాములుయాదవ్, పారిశ్రామిక వేత్తలు హరిత ఇంజనీరింగ్ వాసిరెడ్డి శివ ప్రసాద్, ధరణి రాక్ డ్రిల్స్ పోలేపల్లి కొండలరావు, ఎన్ పి ఇంజనీరింగ్ చనుమోలు నాగభూషణం (యన్ పి బోస్), హిందూస్తాన్ బోర్ వెల్స్ గుంటూరు శ్రీనివాసరావు, అశోక ఇంజనీరింగ్ మచ్చ అశోక్ గౌడ్, పకృతి శ్రీనివాస్ యాదవ్ (శేషు అన్న), సర్వోమాక్స్ (బాలాజీ శ్రీను) గరికపాటి శ్రీనివాసరావు , వీరవల్లి శేఖర్ , భువనగిరి శ్రీనివాసులు,ఉప్పల్ ఆడ హాక్ కమిటి మెంబర్ నీరు కొండ సతీష్ బాబు టి యన్ ఎస్ ఎప్ మాజీ జనరల్ సెక్రటరీ శివానంద్ , ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి : బ్యాగారి వెంకటేష్



కాప్రా, మేజర్ న్యూస్: ఈ నెల 9న నిర్వహించనున్న కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం ఈసీఐఎల్ లోని గౌతమ్ జూనియర్ కళాశాల ఆవరణలో కార్మిక సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు వంద సంవత్సరాలలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోర్ట్ లను తీసుకు వచ్చిందన్నారు. కార్పోరేట్ కంపెనీలకు కార్మికులను బానిసలగా మార్చే ఆ లేబర్ కోడ్ నల్ల డబ్బాలు అమలు చేస్తుందని విమర్శించారు.కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ చేపట్టిన కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసిన కృష్ణానగర్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం

### కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా : ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్: కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకుని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కృష్ణానగర్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భం గా కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరుతూ వారు ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు. దీనికిసానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్య లను తప్పకుండా పరిష్కరిస్తా నని హామీనిచ్చారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభి నందించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ యుగెందేర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విక్రమ్ కుమార్, జై కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలలో హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన రోజారమణి పాత్రలు




రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 6 : భక్త ప్రహ్లాద సినిమాలో ప్రహ్లదగా నటించిన రోజా రమణి తెలుగు ప్రేక్షకులనే కాకుండా జాతీయ స్థాయిలో ప్రశంస అందుకున్నారని అక్కినేని నాటక కళా పరిషత్ స్థాపకుడు సారిపల్లి కొండల రావు అన్నారు . ఆమె నటించిన పాత్రలు ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటాయని తెలిపారు మై హోం అవతార్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విఖ్యాత నటుడు ఎస్వీ రంగారావు జయంతి సందర్భంగా ప్రముఖ నటి రోజా రమణికి ఎస్వీ ఆర్ పురస్కారం ప్రధానోత్సవ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సారిపల్లి కొండల రావు పాల్గొని రోజా రమణికి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్త ప్రహ్లాద సినిమాలో ఎస్వీ రంగారావు వంటి మహానటుడితో సమానంగా బాల ప్రహ్లాద పాత్రలో నటించి రోజా రమణి మెప్పించారని కొనియాడారు. యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రోజా రమణి నటనా ప్రతిభను వివరించారు. సినీ జర్నలిస్ట్ ఏస్ వీ రామారావు ఎస్ వి రంగారావు గురించి వివరించారు. సమన్వయ కర్త రాధాకృష్ణ స్వాగతం పలికారు. తొలుత ఎస్వీ రంగరావు రోజా రమణి నటించిన సినిమాలలో పాటలు బాల కామేశ్వర రావు సురేఖ మధురంగా ఆలపించారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే గోపాల్ అన్నారు.గచ్చిబౌలి రివియా వాస్కులర్ ఇన్స్టిట్యూట్, వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో మోకాళ్ళ నొప్పులు, వెరికోసిస్ పై ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ నేడు బిపి షుగర్ తో పాటు అధికంగా మోకాళ్ళ నొప్పులు, వెన్నునొప్పి,వెరికోస్ వెయిన్స్ సమస్యఅధికమైందన్నారు.సమస్యలకు అధునాత వైద్యం అందుబాటులోకి రావడం శుభ పరిణామం.రివియా వాస్కులర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్లు డాక్టర్ అర్జున్ రెడ్డి , డాక్టర్ కార్తీక్ మిక్కినేనిలు మాట్లాడుతూనేడు వయసుతో సంబంధం లేకుండా మోకాలు నొప్పులు వెన్నునొప్పులు సమస్యలు అధికమయ్యాయి అన్నారు మోకాలి నొప్పులకు, వెన్ను నొప్పుల సమస్య లకుఅధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు, శస్త్ర చికిత్సలు లేకుండానే వైద్యం అందించడం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగాప్రోస్టేట్‌కు,గర్భాశయ శస్త్రచికిత్స లేకుండా వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనియని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అన్నారు. జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని అరుంధతి నగర్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలు చేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బడుగు బలహీనవర్గాలు ఐక్యతతో రాజ్యాధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే ఆయన ఆశయాలు సాధించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతి నగర్ బస్తీ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఎంఆర్పిఎస్ ముషీరాబాద్ ఇన్చార్జ్ రాజశేఖర్ మాదిగ , జన సమితి నాయకులు వెంకటయ్య అజయ్ గౌడ్ బస్తీ వాసవి తదితరులు పాల్గొన్నారు

## పీర్లకొట్టం సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: మొహరం పండుగ సందర్భంగా ఆదివారం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ ఇందిరానగర్ కాలనీలోని పీర్లకొట్టాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, సవారి ఎత్తుకొని ఆలువ చుట్టూ తిరిగారు. ఈ సందర్భంగా మొహరం నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, గణేష్, ప్రవీణ్, సంతోష్ గౌడ్, సందీప్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినవ నగర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివారం పద్మారావు నగర్ లోని అభినవ నగర్ కమిటీ హాల్ లో కాలనీ వాసులు, అధికారులతో సమస్యల పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు కాలనీ వాసులు పలు సమస్యలను విన్నవించారు. ప్రధానంగా ఎంతో రద్దీగా ఉండే రహదారి గుంతలమయంగా మారి ప్రయాణం ఇబ్బందిగా ఉందని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే ప్రధాన రహదారి తో పాటు, ఇంటర్నల్ రోడ్ల లో ఏమైనా అభివృద్ధి, మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే రూపొందించి అందజేయాలని అధికారులను ఆదేశించారు. తరచుగా మ్యాన్ హోల్స్ ఓవర్ ఫ్లో అయి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నదని కాలనీ వాసులు తెలపగా, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే నూతన పైప్ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. కాలనీలోని పార్క్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేయాలని కోరగా, ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్ట్రీట్ లైట్ లకు అడ్డం ఉన్న చెట్ల కొమ్మలను కూడా తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కమిటీ హాల్ పై మరో అంతస్తు నిర్మాణం కు ప్రతిపాదనలు పంపాలని కాలనీ వాసుల కోరిక మేరకు ఆదేశించారు. కాలనీలోని అన్ని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి ఇబ్బందులను తొలగిస్తామని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్



కుర్మ హేమలత, పద్మారావు నగర్ బీ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, జిహెచ్ఎంసి డి ఈ ఆంజనేయులు, వాటర్ వర్క్స్ డి జి ఎం కృష్ణ, ఎలెక్ట్రికల్ తదితర శాఖల అధికారులతో పాటు కాలనీ అధ్యక్షుడు దేశ్ పాండే, రాజేష్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు మహేష్, మహేందర్ గౌడ్, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, వెంకట్, అనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో మతసామరస్యం

## మొహరం సందర్భంగా కనిపించిన దృశ్యం



చార్మినార్, మేజర్ న్యూస్ : పాతబస్తీలో ఆదివారం మతసామరస్యాన్ని చాటి చెప్పింది ఓవైపు షియా ముస్లింలు మొహరం 10వ సంతాపదినాలు నిర్వహించగా మరోవైపు హిందూ సోదరులు బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు పాతబస్తీ నుండి గోల్కొండ జగదాంబ అమ్మవారి కోసం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బోనాలు తొట్టెల ఊరేగింపు నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుడ్డి మల్కాపూర్ చైర్మన్ తల్లారి మల్లేష్ ముదిరాజ్ పాల్గొని బోనాలకు స్వాగతం పలికారు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు దొంతి శ్రీనివాస్ బాల నరసింహ తో పాటు కట్ట అనిల్ కుమార్ ముదిరాజ్ నాసా సత్యనారాయణ కట్ట నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# అలుపెరుగని పోరాట యోధులు బాబు జగ్జీవన్ రామ్



ఎర్రగడ్డ.మేజర్న్యూస్..అణగారిన వర్గాల ప్రజలు సంక్షేమ కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు డా.బాబు జగ్జీవన్ రామ్ అని కాంగ్రేస్ నాయకలు కొనయాడారు. జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్బంగా డా.బీఆర్ అంబెద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ అసోసియెషన్ ఆద్వర్యంలో ఆదివారం జగ్జీవన్ రామ్కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ప్రేమ్నగర్ కూడలిలో గల ఆయన విగ్రహాన్ని పూలతో అలంకరించి నివాళులు అర్పించిన అనంతరం స్వాతంత్ర పోరాటంలో అలాగే పేద ప్రజల సంక్షేమం కోసం జగ్జీవన్ చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియెషన్ అధ్యక్ష్యులు, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రకృష్ణ కుమార్, నేతలు మోసిన్ ఖురేషి , సర్దార్, ఆకాష్ , శ్రీను, నాను, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథ రథయాత్ర



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్పల్లిలో ఉన్న జీహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఇస్కాన్ సైబరాబాద్ (ఇస్కాన్ వేదిక్ కల్చరల్ సెంటర్) ఆధ్వర్యంలో మొదటి శ్రీ జగన్నాథ రథయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. జగన్నాథుడిని భక్తులందరికీ కనిపించేలా వైభవంగా రథంపై ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలను సైతం అందజేశారు.

# ముఖర్జీ సేవలు చిరస్మరణీయం : మాధవరం కాంతారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు భాజపా కార్యాలయంలో ఆపార్టీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టి కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరై ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులలో ఒకరు భారతదేశ స్వాతంత్ర్యం పోరాటం కోసం వివిధ రాజకీయ పార్టీలు, వివిధ భావజాలాలున్నవారంతా కాంగ్రెస్ గొడుగు కిందికి వచ్చి పోరాటం చేశారు. కానీ స్వాతంత్ర్యం తరువాత దేశంలో రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి%ా% కాంగ్రెస్ పార్టీకి ప్రత్యమ్నాయం కావాలనే చర్చ దేశవ్యాప్తంగా మొదలైంది అని అన్నారు. సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమైక్యత రాజకీయ భావజాలం కోసం భారతదేశం ఆసక్తిగా చూస్తోంది అని అన్నారు. ఒకే దేశం ఒకే జండా నినాదంతో అఖండ భారతావని కోసం నినదించిన



భరతమాత ముద్దుబిడ్డ, జన్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖర్జీ త్యాగాలు దేశం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాన్ని ప్రధాని మోదీ 370 ఆర్టికల్ను రద్దు చేసి పూర్తిచేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా సందీప్ మిశ్రా , బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ , బాలానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు జి ఆర్ రమేష్ , రవికుమార్ , బాల్ నారాయణ , జగదీశ్ చారి , మల్లేష్ , ఉదయ్ కుమార్ , అశోక్ , సాయికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ మల్కాజిగిరిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరిలో స్థానిక కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా త్వరలో మల్కాజిగిరిలో బోనాల ఉత్సవాలు ప్రారం భమవుతున్న సందర్బంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని, పండుగ సందర్బంగా ఆలయాల వద్ద చేసిన ఏర్పాట్లు, నూతనంగా నిర్మిస్తున్నసీసీ రోడ్లు,, పవర్ బోర్ వెల్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. నూతనంగా వేసిన పవర్ బోర్ వద్ద, వాటర్ ట్యాంక్ నిర్మించాలని స్థాని కులు కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ,తప్పకుండా నీటి ట్యాంక్ ఏర్పాటు చేయిస్తానని స్థానికు లకు హామీనిచ్చారు. వాటర్ వర్క్స్ అధికా రులు వెంటనే స్వేరేజ్ పూడిక పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు సునీల్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, రవి, ఆశిష్, విశాల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మల్కాజిగిరిలో...ఘనంగా...
# ఉజ్జయిని మహంకాళి అమ్మవారి 'ఘట్టం' ఊరేగింపు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆషాఢ మాసం అమ్మవారి జాతర ప్రారంభానికి సూచికగా ఆదివారం సాయంత్రం పాత మల్కాజిగిరి లోని చారిత్రాత్మకమైన శ్రీ ఉజ్జయిని మహం కాళి దేవాలయం ఆధ్వర్యంలో మల్కాజిగిరి లో 'ఘట్టం ఊరేగింపు (ఎదుర్కోలు)' కార్యక్ర మం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి పోలీసు స్టేషన్ సమీపం లోని అమ్మవారి ఆలయం నుంచి పాత మల్కాజిగిరి, మల్కాజిగిరి చౌరస్తా, గౌతంన గర్ వరకూ ప్రధాన రహదారులలో ఈ ఊరే గింపు జరిగింది. నేటి నుంచి ఈ నెల 19 వర కూ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో అమ్మవారి ఘట్టం ఊరేగింపు నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ నిర్వాకులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 18 న అమ్మవారి ఆలయంలో లక్ష కుంకుమార్చన, అన్నప్రసాద వితరణ , 20వ తేది బోనాల జాతర, 21న రంగం, మధ్యాహ్నం 2 గంటల కు పోతురాజు గావు పట్టుట, సాయంత్రం 5 గంటలకు అమ్మవారిని సాగనంపుట తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్స వాలను విజయవంతం చేయాలని ఉజ్జయిని మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, శోభన్ ముదిరాజ్, గుడిదెన మహేందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు, స్థానికు లు అధిక సంఖ్యలో ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

# మన్యంకొండ హనుమద్దాసు పద్యనాటకం ప్రదర్శన

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః త్యాగరాయగానసభలో ప్రముఖ రంగస్థల రచయిత,కవి దర్శకుడు పల్లేటి లక్ష్మీ కులశేఖర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మన్యంకొండ హనుమద్దాసు చారిత్రక పద్య నాటకాన్ని ప్రదర్శించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సంగీతనాటక అకాడమీ , పాలమూరు కళావిపంచి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పాలమూరు కళావిపంచి అధ్యక్షులు దర్శకులు,నటులు గుంపుల సుదర్శన్ ఆధ్వర్యంలో నాటకం దిగ్విజయం అయ్యింది.కేంద్రసాహిత్యఅకాడమీ పురస్కార గ్రహీత,ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న ,తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రాంచందర్‌రావు ,ఉపాధ్యక్షులు సోమా అంజిరెడ్డి-అతిథులుగా హాజరై నాటకాన్ని ప్రశంసించారు.మన్యంకొండ హనుమద్దాసు మునిమనుమలు మన్యంకొండ దేవాలయం వంశపారంపర్య ఛైర్మన్ అళ హరి మధుసూదన్ హాజరయ్యారు. మూడుగంటల పాటు ఈనాటక ప్రదర్శన జరిగింది.ప్రేక్షకులను అతిథులను సమ్మోహనపరిచింది ఈ నాటకం.ఈ నాటకప్రదర్శన చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరిగింది.నాటకంలో నటించిన నటీనటులు-నంది అవార్డు విజేత గుంపుల సుదర్శన్,



జి.మైత్రీచారి,బి.నారాయణస్వామి,జి.యాదగిరిచారి, టి.రాము, గణేష్,డి.జయరామ్,జి.పురుషోత్తమాచారి, సురభి ప్రియాంక, సురభి జ్యోతి,కే.శివప్రసాద్,జి.ద్రోణాచారి,జి.శివసాయి మనోహర్‌చారి,ఎస్.నాగరాజు-వివిధపాత్రల్లో తమనటనతో అబ్బురపరిచారు.

# వాచ్‌మాన్ వీరబాబు అదృశ్యం
## ఆందోళనలో కుటుంబ సభ్యులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎల్లారెడ్డిగూడలో నివసించే వీరబాబు అనే వ్యక్తి జూలై 2వ తేదీ నుంచి అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఇంటి నంబర్ 8-3-977/4, వాసుదేవ ప్లాజాలో వాచ్‌మాన్‌గా పనిచేస్తున్న వీరబాబు అదే రోజు మధ్యాహ్నం తన పిల్లలకు కేశవనగర్‌లోని సరస్వతి విద్యామందిర్‌కు లంచ్ బాక్స్‌లు తీసుకెళ్లాడు. అనంతరం ఇంటికి తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు, బంధువులు విస్తృతంగా వెతికినప్పటికీ అతని ఆచూకీ తెలియకపోవడంతో జూలై 6న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఇతని గురించిన ఏదైనా సమాచారం ఉంటే పంజాగుట్ట పోలీసులకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మీడియా వర్గానికి ఆరోగ్యంపై అవగాహన కలిగించిన వర్క్‌షాప్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: మీడియా వృత్తి నిపుణుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రూపొందించిన "రన్నింగ్, వెల్‌నెస్ %�డ% యాక్టివ్ లైఫ్‌స్టైల్ వర్క్‌షాప్" ఆదివారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో విజయవంతంగా జరిగింది.హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ మరియు ప్రెస్ క్లబ్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 75 మందికి పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు. రన్నింగ్ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను ఎలా అందిస్తుందో నిపుణులు వివరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల నాయుడు, హైదరాబాద్ రన్నర్స్ వ్యవస్థాపకుడు రాజేష్ వెచ్చా, డా. అమరేశ మలెంపాటి, డా. లహరి సురపనేని, డా. రాజత్ చౌహాన్ వంటి నిపుణులు విలువైన సూచనలు ఇచ్చారు.పరుగు వ్యాయామం, సరైన ఆహారం, హృదయ ఆరోగ్యం వంటి అంశాలపై చర్చలు జరగడంతో ఈ వర్క్‌షాప్ మీడియా వర్గానికి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే అర్థవంతమైన కార్యక్రమంగా నిలిచిందని మీడియా ప్రతినిదులు తెలిపారు.

# సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందు - సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్
## విద్యలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు 20 లక్షల విలువ గల చెక్కులను అందించిన ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం




హైదరాబాద్ సిటీ మేజర్ న్యూస్ : సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ కొనియాడారు. ఉదివారం సికింద్రాబాద్ పీజీరోడ్డులోని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం హాలులో సంఘం స్వర్ణోత్సవ సంవత్సర (1974- 2024) జ్ఞాపకార్థం గత సంవత్సరం. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్ మెడికల్ విద్యలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన నిరుపేదలైన 50 మంది విద్యార్థులకు 20 లక్షల విలువ గల స్కాలర్ చెక్కులను అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేముల శ్రీనివాస్ ముందుగా స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ సంఘం మూడు తరాలుగా ప్రజా సేవను కొనసాగిస్తున్నారని కొనియాడారు. 2047 సంవత్సరానికి మనదేశం వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, ప్రస్తుతం 4.2 ట్రిలియన్ల డాలర్ల ఎకానమీ ఉన్న మన దేశం వంద సంవత్సరాలు జరుపుకునే నాటికి 30 ట్రిలియన్ల డాలర్ల ఎకానమి సాధించేందుకు కలలు కంటుదన్నారు. ఇది ఒక చాలెంజ్ అని, అందుకు తగ్గట్టు దేశం పని చేస్తుందని. దానికి తగ్గట్టుగా నేటి విద్యార్థులు నైపుణ్యాన్ని కలిగి ఉండాలని ఆది నేటి విద్యార్థుల చేతులలో ఉందని అందువల్ల ఇంటర్నెట్, సెల్ఫోన్, డ్రగ్స్ వంటి వాటికి భానిసలు కాకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లల మీద దృష్టి పెట్టి వారిని ఓ కంట కనిపెడుతుండాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) వద్దన్న వచ్చిన పెద్ద సంచలనమనీ దీనిని సరిగ్గా వాడుకోవాలని లేక పోతే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 850 కోట్ల మానవాళి మనుగడకు ప్రమాదకరంగా మారుతుందని, అందువల్ల దానిలో ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంతకు ముందు స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర మాట్లాడుతూ... విద్యలో అత్యంత ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థుల 20 లక్షల రూపాయల విద్యా స్కాలర్షిప్లను అందజేసిన ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అభినందనీయమన్నారు. ఈ విద్యార్థులు విద్యలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంఘం అధ్యక్షులు సోమ దయానంద్ మాట్లాడుతూ.... ఉత్తమ విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గత 30 సంవత్సరాలుగా వెయ్యి రూపాయల చొప్పున 10- 15 లక్షల రూపాయల అందించడం జరిగిందని, స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ , మెడికల్ విద్యలో మెరిటోరియల్ స్టూడెంట్స్ కు 20 వేల నుండి 50 వేల వరకు విద్యా స్కాలర్ షిప్లను ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. విద్యార్థుల ఎంపిక ప్రక్రియ కూడ ప్రైవేటు ఏజెన్సి ద్వారా జరిపి, పేద విద్యార్థులు అందునా 9.9 సాధించిన విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్ లు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చీల విజయ్ కుమార్, కోశాధికారి ముస్త్యల చంద్రశేఖర్ స్కాలర్ షిప్ సబ్ కమిటీ చైర్మన్ పిప్పల విశ్వేశ్వర రావు, వీసంశెట్టి ప్రేమ్ కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు ప్రకాష్ అమ్మనబోలు, దొండు అజిత్ కుమార్, బూరుగు నరేష్, సోమ ప్రద్యుమ్న, ఉప్పల రాజేశ్వర్, ఇమీడియట్ పాస్ట్ చైర్మన్ ఆఫ్ ది కమిటీ పిప్పల అశోక్ కుమార్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



కాప్రా, మేజర్ న్యూస్: హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్ స్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ124 వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్ర పటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె. రమేష్ యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, టీ.కృష్ణ రెడ్డి, శ్రీహరి, వారల రమేష్ తదితరులు పాల్గొన్నారు



**అభినందన** ఆర్‌బిట్రేషన్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్,ఎలక్షన్ ఫర్ కోపరేటివ్ సొసైటీస్ రెండు డాక్యుమెంటరీలను కోపరేటివ్ సొసైటీస్ డే సందర్భంగా ఎస్వీకేలో ఆవిష్కరించారు. ప్రదర్శించారు.కోపరేటివ్ సొసైటీల కమిషినర్ కే.సురేంద్రమోహన్ డాక్యుమెంటరీల్లో ప్రదాన పాత్రధారి గిరిబాబు రాజునేతను ఘనంగా సత్కరించి అభినందించారు-

**ముషీరాబాద్, మేజర్ న్యూస్**

# పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి దోహదపడుతుంది

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి దోహదపడుతుం దని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీకి చెందిన యాశ్వసిన్ (9 సంవత్సరాలు)పుట్టినప్పటి నుంచి ఎదుగుదల లేని సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో, అ చిన్నారికి ఇంజక్షన్లు అవసరం ఉన్న నేపథ్యంలో, నీరు పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో, సీఎం సహాయ నిధి కోసం స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ ని సంప్రదించి, సీఎం సహాయనిదికి దరఖాస్తు చేయడంతో దానికి వారికి లక్ష పదివేలు మంజూరు కావడంతో, ఆ ఎల్.ఓ.సీ. చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త : డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాష్ట్ర యవజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి బషీర్‌బాగ్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని స్వాతంత్ర సమరయోధునిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో బాబు జగ్జీవన్‌రామ్ భారతావనికి విశేష సేవలందించారని కొనియాడారు. కార్యక్రమములో వినోద్ కుమార్, నాగరాజు, గురునాథ్‌రావు, భరత్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి రూ 20 వేల ఆర్థిక సహాయం అందజేత

### అండగా నిలిచిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ సభ్యులు
### మరింత మంది దాతలు ఆదుకోవాలి : గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న అశోక్ (30) కు షుగర్ వ్యాధి కారణంగా కుడి కాలు ఇన్ఫెక్షన్ కావడంతో 20 రోజుల క్రితం వైద్యు లు అశోక్ కుడికాలుని తొలగించారు. అశోక్ జీవనోపాధి కోల్పోయి తనకు ఆర్థిక సంక్షోభం ఏర్పడడంతో ఇల్లు గడవడానికి , వైద్యానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడు తున్నాడు. ఈ విషయాన్ని మానవసేవే మాధ వ సేవ వాట్సాప్ గ్రూప్ సభ్యురాలు అనిత, తమ వాట్సాప్ గ్రూప్ సభ్యులకు తెలిపారు. గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, గ్రూప్ లో ఉన్న సభ్యులతో పాటు తన చిన్న నాటి బేగాస్ హై స్కూల్ మిత్రులు స్పందించారు. ఆదివారం సాయంత్రం వారంతా అశోక్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. బాధితుడికి రూ 20 వేల ఆర్థిక సహాయాన్ని (చెక్కురూపంలో) అందజే శారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ..30 ఏళ్ళకే అశోక్ కి ఇలాంటి పరిస్థితి ఏర్పడడం దురదృష్టం, బాధాకరమన్నారు. మరింత మంది దాతలు స్పందించి బాధితుడిని ఆదుకోవాలని ఆయ న కోరారు. దాతలు ఎవరైనా అశోక్ కి సహా యం చేయదలిస్తే 9573894447 నెంబర్‌కు గూగుల్ పే, ఫోన్ పే చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రషీద్, వెంకట రమణ, అనిత, జంగాల శ్రీరాంయాదవ్, తుపాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఫ్రాంక్లిన్ రౌండ్ టేబుల్ టెంపుల్టన్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అద్భుతం

### మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి





గండిపేట్ మేజర్ న్యూస్ (జులై 05) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సహాయం వెలకట్టలేనిదని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ రౌండ్ టేబుల్ నిర్మించిన నూతన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్ షాకోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థ లు ముందుకు వచ్చి అదనపు తరగతు గదులను నిర్మించడం చాలా గొప్ప విషయమని అన్నారు. తమ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసినందుకు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమములో ముఖ్య అతిథులు ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ప్రతినిధులు బ్రెయిన్ ఏక్స్ , రౌండ్ టేబుల్ ప్రతినిధులు నిర్మల్ మాజీ కార్పొరేటర్ లు సంతోషి రాజి రెడ్డి , పుష్ప శ్రీనివాస్ రెడ్డి , గండిపేట మండల విద్యాధికారి విజయ్ కుమార్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కవిత , ప్రధాన ఉపాధ్యాయులు సైది రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.వెంకట్రామన్, అరుణాచలం మురుగనాథంలకు గీతం గౌరవ డాక్టరేట్లు,
### 19న గీతం 16వ స్నాతకోత్సవంలో ప్రదానం
### శాస్త్ర-సాంకేతికత, సామాజిక పరివర్తనకు సత్కారం,

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 19న నిర్వహించిన 16వ స్నాతకోత్సవంలో ఇద్దరు ప్రముఖులను గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసి, సత్కరించనుంది. కల్పక్కంలోని ఇందిరా గాంధీ అణు పరిశోధనా సంస్థ పూర్వ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్, ప్రపంచవ్యాప్తంగా 'ప్యాడ్ మ్యాన్'గా పేరొందిన ప్రముఖ సామాజిక వ్యవస్థాపకుడు, ఆవిష్కర్త శ్రీ అరుణాచలం మురుగనాథంలను గీతం సత్కరించనుంది. శాస్త్ర, సాంకేతిక, ఆవిష్కరణ, సామాజిక పరివర్తనకు వారి అద్భుతమైన కృషిని గుర్తిస్తూ ఈ గౌరవ డిగ్రీలను ప్రదానం చేయనున్నారు. ప్రఖ్యాత అణు భౌతిక శాస్త్రవేత్త,ఒక వస్తువు లేదా పదార్థాన్ని పాడుచేయకుండా, దాని గురించి సమాచారాన్ని సేకరించే ప్రక్రియ(నాన్–డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్ )లో నిపుణుడు డాక్టర్ బి.వెంకట్రామన్, భారతదేశ అణు, వ్యూహాత్మక సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి మూడు దశాబ్దాలకు పైగా తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన మార్గదర్శక కృషి అణుశక్తి, అంతరిక్షం, రక్షణ, సాంస్కృతిక వారసత్వ సంరక్షణ వంటి కీలక రంగాలకు ప్రయోజనం చేకూర్చింది. ఆయన అనేక జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు. తమిళనాడుకు చెందిన సామాజిక సంస్కర్త అరుణాచలం మురుగనాథం, తక్కువ ధరకే శానిటరీ ప్యాడ్ తయారీ యంత్రాన్ని కనుగొనడం ద్వారా గ్రామీణ భారతదేశంలో పరిశుభ్రతలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ఆయన అట్టడుగు స్థాయి ఆవిష్కరణ దేశవ్యాప్తంగా మహిళలకు సాధికారత కల్పించడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2014లో టైమ్ మ్యాగజైన్ వంద మంది అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో అరుణాచలం పేరును చేర్చగా, 2016లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. విభిన్న రంగాలలో సమాజానికి పరివర్తన కలిగించే కృషి చేసిన వ్యక్తులను సత్కరించుకోవడానికి గీతం గౌరవ డిగ్రీలను ప్రదానం చేస్తున్న విషయం విదితమే.

# అలరించిన పాటల పల్లకి



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 6 : సంకీర్తన కళాసమితి (నెల్లూరు) ఆధ్వర్యంలో పాటల పల్లకి పేరిట సంగీత విభావరి రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర జిఎస్టి జాయింట్ కమిషనర్ వై.శ్రీలీల, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ అఖిలేష్, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంకీర్తన కళాసమితి (నెల్లూరు) ఆధ్వర్యంలో 99వ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ గాయనీ, గాయకులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. పేద కళాకారులను సంస్థ ద్వారా ఆదుకోవడం సంతోషదయకమన్నారు. సభకు ముందు గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. అనంతరం గోల్డ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ చందా వెంకటేష్ కు జీవిత సాఫల్య పురస్కారంతో పాటు పలువురు ప్రముఖులను సన్మానించారు. కార్యక్రమంలో వర్చుసా సిఎండి వాయిగండ్ల వెంకట్ సంస్థ ఫౌండర్ జేబీఎస్ కృష్ణమోహన్, అధ్యక్షుడు కనకరాజు, కార్యదర్శి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే సుబద్రనగర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్థాం

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సుబద్రనగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పాల్గొని కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ప్రధాన సమస్యగా మారిన సర్వే నెంబర్ 14 ప్రొహిబిటెడ్ ఏరియా, మంచినీటి సమస్య, భూగర్భ డ్రైనేజీ సమస్యను కూడా అధికారుల దృష్టికి తీసుకువె ళ్లడం జరిగిందని, అతి త్వరలోనే సమస్యలు పరిష్కారమయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మణస్వామి, సభ్యులు సుబ్రమణ్యం, నరసింహారావు, సత్యనారాయణ, జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.